కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 12 జనవరి 2026

## సీఎం రిలీఫ్ ఫండ్, పేదలకు వరం లాంటిది

### టిడిపి ఇన్చార్జ్, చమర్తి



సిద్ధవటం, జనవరి 11 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజలకు భరోసా కల్పించేలా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం, దేవుడిచ్చిన వరమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజ్ తెలిపారు మండలంలోని ముమ్మడి గుంటపల్లి ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన రవి కొన్ని రోజులుగా అనారోగ్యాలతో బాధపడుతూ పలు వైద్యశాలలో చికిత్స సేవలు అందించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి కుటుంబానికి భరోసా ఇచ్చేలా సీఎం రిలీఫ్ ఫండ్ 66572/ రూ, చెక్కును ఆదివారం రాత్రి వారి కుటుంబ సభ్యులకు అందించామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా అనారోగ్యాలతో బాధపడుతున్న పేషెంట్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు చలమయ్య యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు పార్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బిటీ కాలేజీ మైదానంలో నిలిచిపోయిన పోలీస్ పరేడ్ వేదిక పనులు...?

మదనపల్లెక్రైమ్, జనవరి 11 ప్రభాతవార్త.

గణతంత్ర వేడుకల నిర్వహణకు సిద్ధమవుతున్న తరుణంలో మదనపల్లెలోని బీటీ కాలేజీ మైదానంలో నూతనంగా నిర్వహించ తలపెట్టిన పోలీస్ పరేడ్ వేదిక పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే వేడుకలను వైభవంగా నిర్వహించాలని నిర్ణయించిన అధికారులు, అందుకోసం బీటీ కాలేజీ మైదానాన్ని వేదికగా ఎంపిక చేశారు. ఈ మేరకు వేదిక నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించగా, పనులు మొదలైన రెండు రోజులకే ఒక్కసారిగా ఆగిపోయాయి. కేవలం రెండు రోజుల పాటు మాత్రమే పనులు సాగడం, ఆపై కార్మికులు గానీ, యంత్రాలు గానీ కనిపించకపోవడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. గణతంత్ర దినోత్సవానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే సమయం ఉండటంతో, ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఈ నెల 26 లోపు వేదిక సిద్ధమవ్వడం అసాధ్యంగా కనిపిస్తోంది. పనులు ఆగిపోవడానికి గల కారణాలు మాత్రం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. వేదిక సిద్ధం కాకపోతే ప్రతిష్టాత్మకమైన పోలీస్ పరేడ్ ఎక్కడ నిర్వహిస్తారు అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయిస్తారా? లేక వేదికను మార్చుతారా అన్నది వేచి చూడాలి.

# ఘనంగా ప్రారంభమైన గండికోట ఉత్సవాలు







జమ్మలమడుగు, జనవరి 11, ప్రభాతవార్త:

గండికోట ఉత్సవాలను ఎంతో ఆనందంతో జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం గండికోట ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ మన గండికోట చరిత్రను తెలుసుకోవడానికి వచ్చిన అందరికీ స్వాగతమన్నారు. 3 రోజులు పాటు జరిగే ఉత్సవాలు వివిధ కార్యక్రమాలు నిర్వహణ ఉందన్నారు. గండికోట చరిత్ర గురించి తెలుసుకోవడానికి చర్చా కార్యక్రమం కలదన్నారు. ఈ ప్రాంత రుచులను తెలుసుకోవడానికి పోటీల నిర్వహణ జరిగింది. విదేశాల నుంచ వివిధ ప్రాంతాల నుంచ వచ్చి గండికోట గురించి తెలుసుకోవడానికి రావడం, ఇక్కడే బస చేసి తెల్లవారి జామున సూర్యోదయం చూడడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సాస్కి నిధులతో చర్యలు చేపడుతున్నామన్నారు. గండికోట మైలవరం జలాశయాలను అభివృద్ధి చర్యలు చేపట్టడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గండికోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. జంట రిజర్వాయర్లు గండికోట, మైలవరం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడులు సంయుక్తంగా గండికోట అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. హెలీకాప్టర్ ద్వారా ఈ ప్రాంతాన్ని తిలకించడం గొప్ప అనుభూతి. ఈ ప్రకృతి, గండికోట జలాశయం, గాలి మరలు ఎంతో ప్రత్యేకమన్నారు. ఈ గండికోట పర్యాటక ప్రాంతం అభివృద్ధిలో పరుగులు పెట్టాలని ఈ ప్రాంతం అభివృద్ధికి 65 రోడ్లు సాస్కి నధులు పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కల్యాణ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో నిలుపుతామన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి నారాచంద్రబాబునాయుడుకు ధన్యవాదాలన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్, పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి రోడ్డు అనుసంధానానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి కేబినెట్‌లో పర్యాటక రంగం అభివృద్ధికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యనిచ్చింది. రూ.19కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధికి అమలు చేస్తున్న స్టార్టప్ కడప, స్మార్ట్ కిచెన్ పరిశ్రమలు, ఒబెరాయ్ హోటల్ ఇలా ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గండికోట మన వారసత్వ సంపద, చారిత్రక కట్టడమన్నారు. సుందరమైన ప్రకృతి సోయగం కలిగిన గండికోట ప్రాంతం అనేక రాజ వంశాలు అభివృద్ధి చేశాయన్నారు. మత సామరస్యానికి ప్రతీక గండికోట అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కూటమి ప్రభుత్వం ఆధికారం చేపట్టిన తరువాత రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు చారిత్రక కట్టడాల పరిరక్షణ, రాష్ట్ర పండగలను, ఉగాది పండగ ఉత్సవాల నిర్వహణకు ఈ ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. తిరుపతిలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గండికోట అభివృద్ధికి రూ.78 కోట్లు సాస్కి నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటక ప్రాంతాలను తిలకించేందుకు వచ్చే వారికి అవసరమైన వసతి, సదుపాయాల ఏర్పాటుకు కృషి అమోఘమన్నారు. యునెస్కో వారి సహకారంతో గండికోటను వారసత్వ సంపదగా గుర్తించేందుకు కృషి, మరో రెండు సంవత్సరాలలో ఏపీ పర్యాటక రంగానికి గమ్యస్థానంగా చేస్తామన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న గండికోట ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టరు డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచకేత్ విశ్వనాథ్‌లను అభినందించారు. ఏకో టూరిజం అభివృద్ధికి కృషి, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు టూరిజం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు తద్వారా జీవన ప్రమాణాల పెంపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.





## గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ స్థాయికి ఎదుగుతు న్న క్రీడాకారులు




పులివెందుల , జనవరి 11 , ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదుగుతున్నారని ఇది మన దేశానికి క్రీడారంగానికి శుభ సూచ్చమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందుల జేఎన్టీయూ కళాశాల లో సైకిల్ పోలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ సీనియర్ (బాలికల ) జాతీయ సైకిల్ పోలో ఛాంపియన్‌షిప్ పోటీలు పులివెందులలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో భాగంగా జేఎన్టీయూ పులివెందుల కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఛత్తీస్‌గఢ్ – బెంగాల్ జట్ల మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగో పాల్ రెడ్డి ప్రారంభిం చారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు శాసనమండలి సభ్యులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో మాట్లాడి ఉత్సాహం నింపారు. అనంతరం మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తూ, క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు. మహిళా క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి జాతీయ పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా యువతకు క్రీడలపై ఆసక్తి పెరిగి, రాష్ట్రానికి, దేశానికి మంచి క్రీడాకారులు రూపుదిద్దుకుంటారని పేర్కొన్నారు. పులివెందులలో జరుగుతున్న జాతీయస్థాయి సైకిల్ పోలో క్రీడ పై ప్రజలకు అవగాహన ఏర్పడేలాగా పులివెందుల పట్టణంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులచే సైకిల్ తొక్కుకుంటూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, భాజాపా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శివ భూషణ్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యా యులు డివి కొండారెడ్డి, సైకిల్ పోలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ దినేష్,ఇండియా టెక్నికల్ కమిటీ చైర్మన్ జి. చందర్ రావు, ఇండియన్ సెలెక్షన్ కమిటీ చైర్మెన్ ఎమ్. నాయక్ , ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ రామకృష్ణ రావు టోర్నమెంట్ ఆర్గనైజర్ డి. రేవంత్ తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, రిఫరీలు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారు.

## సైబర్ మాయగాళ్ల వలలో పడొద్దు

### జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లెక్రైమ్, జనవరి 11 ప్రభాతవార్త.

సంక్రాంతి సంబరాల వేళ, ప్రజల ఆశను పెట్టుబడిగా మార్చుకొని రెచ్చిపోతున్న సైబర్ మాయగాళ్ల వలలో పడొద్దని, సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. పండుగ ఆఫర్లు, ఉచిత గిఫ్ట్ కార్డులు, భారీ డిస్కౌంట్ల పేరుతో సోషల్ మీడియాలో తిరుగుతున్న సందేశాలను నమ్మి క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతాయన్నారు. పండుగ వేళ ఆన్‌లైన్ షాపింగ్, ట్రావెల్ బుకింగ్‌లు ఎక్కువగా ఉంటాయన్న విషయాన్ని పసిగట్టిన కేటుగాళ్లు, పేరున్న కంపెనీల పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. "సంక్రాంతి స్పెషల్ గిఫ్ట్", "లిమిటెడ్ టైమ్ ఆఫర్" అంటూ వాట్సాప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేస్తే మొబైల్‌లో మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అవుతుందని, తద్వారా ఫోన్ గూఢచారిలా మారి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తుందని వివరించారు. ముఖ్యంగా యాప్ డౌన్‌లోడ్ చేయమని పంపే ఏపికె ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంక్ అధికారులమని చెప్పినా, లక్కీ డ్రా వచ్చిందని ఫోన్ చేసినా పొరపాటున కూడా ఓటీపీ, పిన్ నంబర్, పాన్ కార్డు వివరాలు చెప్పకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే స్పందించి, పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి తెచ్చుకునేందుకు మోసం జరిగిన గంటలోపు 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సకాలంలో సమాచారం ఇస్తే సాంకేతిక పరిజ్ఞానంతో నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి డబ్బును తిరిగి రప్పించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఒకే తల్లి బిడ్డలే... చివరకు రక్తపాతం...

గోపవరం. జనవరి. 11. ప్రభాత వార్త.




గోపవరం మండలం శ్రీనివాసపురం సత్య టౌన్షిప్ దగ్గర ఒకే తల్లి బిడ్డలే... చివరకు రక్తపాతం... చిన్న గురవయ్య మృతి. డబ్బుల వివాదం ఒకరి ప్రాణాలు తీసింది. మరొకరి పరిస్థితి విషమం. కడప జిల్లా గోపవరం మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒకే తల్లి బిడ్డలైన అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.బంధువులు తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా కలసపాడు మండలం రామాపురం గ్రామానికి చెందిన మూడే తిరుమలయ్య, గుర్రమ్మ దంపతులకు నలుగురు కుమారులు. పెద్ద గురవయ్య, మూడవ గురవయ్య, రెండవ చిన్న గురవయ్య, చివరి గురవయ్య. వీరిలో పెద్ద గురవయ్య, చివరి గురవయ్య వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.చిన్న గురవయ్య తన అన్న నడిపి గురవయ్యకు, మరో అన్నకు సుమారు రూ.15 లక్షల వరకు డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగిన నేపథ్యంలో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఆదివారం డబ్బుల విషయమై మాట్లాడుకుందామని గోపవరం మండలంలోని సత్య టౌన్షిప్ సమీపానికి రమ్మని పిలిచారు.అక్కడ మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో పెద్ద గురవయ్య, నడిపి గురవయ్య కలిసి చిన్న గురవయ్యపై తలపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో చిన్న గురవయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్ద గురవయ్యకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు.అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి ఈ ఘటనను గమనించి 108కు, పోలీసులకు సమాచారం అందించాడు. 108 అంబులెన్స్ ద్వారా వారిని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న పెద్ద గురవయ్యకు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. మృతుడి భార్య, కుటుంబీకులు సంఘటనా స్థలానికి చేరుకుని భర్త మృతదేహాన్ని చూసి విలపించడం హృదయ విదారకంగా మారింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు వంశీ.నాలుగో తరగతి, కావ్య.మూడో తరగతి. చదువుతున్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రెవెన్యూ అధికారుల పై జిల్లా కలెక్టర్ కొరడా

**రైతుల పాసు పుస్తకాల పంపిణీలో నిరక్ష్యంపై చర్యలు**

**11 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు**

**కడప, పులివెందుల ఆర్డీఓలకు మెమోలు జారీ**

**తొండూరు తహశీల్దార్ సస్పెన్షన్**

పులివెందుల , జనవరి 11 , ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టింది. కానీ కడప జిల్లాలో రైతులకు పపాస్ పుస్తకాలు పంపిణీ చేయడంలో విమర్శలు రావడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడంలో తీవ్ర నిరక్ష్యం వహించిన రెవెన్యూ అధికారులపై కొరడా ఝులిపించారు. ప్రభుత్వం ఈనెల 2 నుంచి 9వ తేది వరకు పట్టాదారు పాసుపుస్త కాలు రైతులందరికీ పంపిణీ చేయాలని ఆదేశించినప్పటికీ నిరక్ష్యం వహిస్తూ అలసత్వం ప్రదర్శిస్తున్న రెవిన్యూ అధికారులపై చర్యలకు ఉపక్రమించారు.తొండూరు తహసీల్దార్ రామచంద్రుడును కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే చెన్నూరు, పెండ్లిమర్రి, వీఎన్ పల్లె, గోపవరం, పోరుమామిళ్ల, కలసపాడు, చక్రాయపేట, ఖాజీపేట, బి.మఠం, ప్రొద్దుటూరు, సీకే దిన్నెమండల తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తహసీల్దార్లు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీలో చేస్తున్న నిరక్ష్యాన్ని గమనించకుండా, సరైన రీతిలో పర్యవేక్షించని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్, పులివెందుల రెవెన్యూ డివిజన్ అధికారి చిన్నయ్య లకు మెమోలు జారీ చేశారు.

## సంక్రాంతి ఉత్సవ ఆహ్వానం పత్రిక విడుదల



మైదుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:

మైదుకూరు శ్రీశ్రీశ్రీ మాధవ ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ బెల్లం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో సంక్రాంతి ఉత్సవ ఆహ్వానం పత్రిక వెల్లడించారు. అనంతరం ఆలయ చైర్మన్ సుబ్బరాయుడు మాట్లాడుతూ మైదుకూరు పాత ఊర్లో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ మాధవరాయ స్వామి సంక్రాంతి ప్రతి సంవత్సరం జరుగు ఉత్సవంలో భాగంగా 14 న బుధవారం భోగి పండుగ,15 గురువారం మకర సంక్రాంతి,16 శుక్రవారం కనుమ పండుగ ఈ మూడు రోజులు ఉత్సవములు జరుగును,16 వ తేది సాయంత్రం నుండి స్వామివారి పార్వేట పట్టణ పాతూరు నుండి ప్రారంభమై నంద్యాల రోడ్డు, శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్, కడప రోడ్డు మీదుగా భక్త జన సందేహం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చి అనంతరం 16 గ్రామాల పార్వేటకు బయలుదేరి వెళ్తారు. కావున భక్తులందరూ సకుటుంబ సమేతంగా పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందవలసిందిగా శ్రీశ్రీశ్రీ మాధవ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

పుంగనూరు డిసెంబర్ 11 ప్రభాతవార్త



తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను పండుగలను పరిరక్షించుకోవాలని వారాహి నారాయణి ఫౌండేషన్ చైర్మన్ పూల హేమంత్ రాయల్ అన్నారు. వారాహి నారాయణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సందర్భంగా బిఎంఎస్ క్లబ్ ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో పలు వార్డుల నుంచి మహిళలు పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ఏ .రూప,ద్వితీయ బహుమతి టి. ఈశ్వరి,తృతీయ బహుమతి పల్లవి అందుకోగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## వేడుకగా పిల్లలకి ఆటలు పోటీలు

పుంగనూరు జనవరి 11 ప్రభాతవార్త



టిడ్కో గృహ సముదాయంలో మన ఇల్లు మన సంక్రాంతి కార్యక్రమం రెండవ రోజు ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ నేపథ్యంలోనే వాలీబాల్, పరుగు పంద్యాలు, కబడ్డీ పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ తో పాటు వివిధ పోటీలు జరగగా యువకులు ఆసక్తిగా పాల్గొన్నారు. తర్వాత గెలుపొందిన వారికి టిడ్కో ఇంచార్జ్ రవీన్‌కుమార్‌రెడ్డి బహుమతులు అందజేస్తామని తెలిపారు.



గండికోట ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పులివెందుల, జనవరి 11, ప్రభాతవార్త :** పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ నందు ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రభుత్వ రంగంలో నడుస్తున్న అతిపెద్ద రోడ్డు రవాణాసంస్థగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు నమోదుచేసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థను ప్రజలు ఆదరించా లని, ఉద్యోగులు కష్టపడి పనిచేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, తద్వారా రాబోయే తరాలకు, నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా , ప్రతి ఉద్యోగ, కార్మిక సోదరుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సదుపాయమే కాకుండా, ముఖ్యమంత్రి ఆదేశాలతో త్వరలో దివ్యాంగులకు కూడా ఉచిత రవాణా సౌకర్యం కల్పించ బోతున్నా మన్నారు. ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని, ఆర్టీసీ మాజీ ఉద్యోగి, ప్రముఖ వ్యాపారవేత్త సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో మేనేజర్, సహఉద్యోగులతో కలిసి సంస్థ ఫౌండేషన్ డే కేక్ కట్ చేసి కార్మికులకు, దివ్యాంగులకు అందించారు. అనంతరం సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన దుస్తులను వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మేనేజర్ కుళ్లాయప్ప, ఆర్టీసీ ఉద్యోగ నాయకులు పిఎస్ఎన్ రావు, రామచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకు లు బిరుసు ప్రతాప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వద్దే ఓబన్న 219 వ జయంతి ఉత్సవాలు



**పులివెందుల , జనవరి 11 , ప్రభాత వార్త :** పులివెందుల స్థానిక అహోబిలాపురం సర్కిల్లో భారత స్వాతంత్ర సమర యోధులు రేనాటి వీరుడు శ్రీ ఒడ్డే ఓబన్న 219 వ జయంతి ఉత్సవాలను పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వద్దే ఓబన్న భారత స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారిని గెరిల్లా యుద్ధ తంత్రాలతో గడగడలాడించారని రేనాటి వీరునిగా పేరుపొంది పేద గిరిజన వర్గాల వాళ్లకు బాసటగా ఉండి బ్రిటిష్ వారిని ఎదిరించి న్యాయం కోసం పోరాడారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్వ సైన్యాధ్యక్షునిగా కోవెలకుంట్ల లోని బ్రిటిష్ వారి ఆర్థిక ట్రెజరీలపై దాడి చేసి వారి ఆర్థిక మూలాలను దెబ్బతీశారని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటంలో కనుమరుగైన ధైర్యశాలి, రాయలసీమ రత్నం,యుద్ధం ఒక ఊపిరిగా సాగిన ఒడ్డె ఓబన్న జయంతిని జరుపు కోవడం భారత జాతికి గర్వ కారణం అని తెలిపారు ఈ కార్యక్రమంలోరామాంజనేయులు ఈశ్వరయ్య గండి ఆంజనే యులు గంగాధర నాగేష్ నాగరాజు, కుళ్లాయప్ప, ప్రశాంత్, రాజు, వెంకటేష్, వెంకటరమణ, వడ్డెర యువత పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## రెండు గడ్డివాములు దగ్ధం

**దువ్వూరు, జనవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగటి తిమాయపల్లె గ్రామంలో ప్రమాద వశాత్తు రెండు గడ్డివాములు దగ్ధం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితుడు మేడా చిన్న నరసింహులుకు చెందిన రెండు గడ్డివాములు ఇటీవల వరి కోత కోసి గడ్డి ఇంటికి తీసుకొని వామి వేసుకోగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయాయి. గడ్డి వాముల విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని చిన్న నరసింహులు వాపోయాడు. పశువులకు మేత లేక అవస్థలు పడుతున్నట్లు తెలిపాడు.

## బ్రాహ్మణపల్లి వరకు వీధి దీపాల ఏర్పాటు



**పులివెందుల,జనవరి 11, ప్రభాతవార్త :** పులివెందుల రింగ్ రోడ్ నుంచి బ్రాహ్మణపల్లి వరకు ప్రజలకు మరింత భద్రత, సౌకర్యం కల్పించే ఉద్దేశంతో మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామిరెడ్డి సహకారంతో ఆదివారం వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామి రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.57,000 విరాళంగా అందించగా, ప్రభుత్వ నిధుల నుంచి సుమారు రూ.5 లక్షల మేర ఖర్చు చేసి వీధి దీపాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రా మిరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచు కొని అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అంది స్తూనే ఉంటానని తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగాలని ఆయన అన్నారు. ఈ పనులను మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో సమర్థవంతంగా పూర్తి చేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన అనంతరం మద్దూరు వెంకటరామిరెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ దీపాలను వెలిగించారు. రింగ్ రోడ్ నుంచి బ్రాహ్మణపల్లి వరకు వెలుగులు విరజిమ్మ డంతో రాత్రి వేళల్లో రాకపోకలు సులభమయ్యాయని, ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

**కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీలోని పాత హరిజనవా డలో నెలకొన్న మంచినీటి సమస్యను స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచా యతీ కార్యదర్శి గంగాదేవీలు పరిష్కరించారు.



గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మోటారు మరమ్మతులకు గురికావడం దాంతో పాటు పైపులైన్లు మర మ్మతులు కావడం జరిగింది. ఈ సమస్యను తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి మోటారు మరమ్మతులు చేయించి అలాగే గ్రామంలోని పైపులైన్లు మరమ్మతులు చేయించి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.

## జాతరో జాతర బోయకొండ గంగమ్మ జాతర

**గడ్డంవారిపల్లి(చౌడేపల్లి), జనవరి 11 ప్రభాతవార్త**



మండలంలోని పంచాయతీ కేంద్రం గడ్డంవారిపల్లిలో గ్రామదేవత బోయ కొండ గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించిన 42రోజుల తర్వాత అమ్మ వారికి జాతర నిర్వహించినట్లు నిర్వాహక కమిటీ ధర్మకర్త గిరిబాబు తెలిపారు. ఉదయాన్నే సాంప్రదాయబద్దంగా పూజలు జరిగాయి. మహిళలు పిండిదీపాలతో అమ్మవారిని ఆరాధించారు. అదే విధంగా భక్తులు గెరిగలు చెల్లించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొనింది. గ్రామంలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో చిన్నారాయల్

**బోయకొండ(చౌడేపల్లి), జనవరి 11 ప్రభాతవార్త**



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను పుంగనూరు జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ సిరివేలు గంగాధరం(చిన్నారాయల్) ఆయన కుటుంబ సభ్యులతో దర్శించుకొన్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండపంలో వేదాశీర్వాదం, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ఆలయంలో ఇటీవల చోటు చేసుకొన్న పరిణామాలను కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా చర్యలు తీసుకొంటామని ఆయన అన్నారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## అవోపా అధ్యక్షునిగా బైరిశెట్టి సునీల్..

### అవోపా బలోపేతానికి కృషి చేస్తాం

**వేంపల్లె:జనవరి:11:(ప్రభాత వార్త)**



స్థానిక ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా) అధ్యక్షునిగా మరోసారి బైరిశెట్టి సునీల్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం వాసవి కళ్యాణ మండపంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరూ సునీల్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అవోపా సలహాదారు కొప్పరపు శ్రీనివాసులు శెట్టి ప్రకటించారు. కార్యవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరోసారి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవోపా బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని, సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. అలాగే గతంలో అవోపా ద్వారా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరిన్ని చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, సలహాదారులు మిట్టా నర్సింహులు, దారా సుబ్బరాజు, సభ్యులు పినుపోలు చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత పెంపుదలకు పండుగలు దోహదం

**వేంపల్లె:జనవరి:11:(ప్రభాత వార్త)**



పండుగలు మనుషుల మధ్య ఐక్యత పెంపొందించి, పరస్పర సోదరభావాన్ని కలిగిస్తాయని, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో దోహద పడుతాయని స్థానిక తేజ స్కూల్ కరస్పాండెంట్ మహాదేవరెడ్డి హెచ్ఎం నాగేశ్వరమ్మలు అన్నారు. శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు చేపట్టారు. పాఠశాల ఆవరణంలో భోగిమంట, భోగిపళ్లు, గాలిపటాలను ఎగురవేశారు. అలాగే విద్యార్థులతో ముగ్గుల పోటిలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అంతేకాకుండా కోలాటం, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరింత ఆహ్లాదకరమైన ఆకర్షణగా నిలిచాయి. పండుగలు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికని, కుటుంబ సభ్యుల మధ్య ఎంతో వైభవంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని కాకుండా చేయాలని మాజీ సీఎం జగన్ కుట్ర

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ఆదివారం ఆయన స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత 201419 మధ్య టిడిపి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే అంగీకరించిన జగన్, తర్వాత ఆయన పాలనలో మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి నవ్యాంధ్రప్రదేశ్ ను రాజధాని రహిత రాష్ట్రంగా చేశారని, ప్రస్తుతం కూటమి పాలనలో శరవేగంగా రాజధాని పనులు జరుగుతున్న నేపథ్యంలో అమరావతి నదీ పరివాహక ప్రాంతమని, రాజధాని అనే పదం రాజ్యాంగంలో లేదని ఒకసారి, ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడే రాజధాని అని మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. అంటే గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కొంతకాలం జైలులో వున్నారని, పాలన, అధికార యంత్రాంగం అక్కడ నుండే సాగాలా అని ప్రశ్నించారు. మద్రాసు ఐఐటి వారు అమరావతి ని రాజధానికి అనువైన ప్రాంతంగా తేల్చినా కూడా జగన్ విషం చిమ్మడం దారుణమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపూరి రాము నాయుడు పాల్గొన్నారు.

## బంధం లేని బాటలో దేవుళ్లే నిలిచారు

**జమ్మలమడుగు, జనవరి 11, ప్రభాతవార్త:** జమ్మలమడుగు చింత కాంపౌండ్ నందు మలయత పద్మనాభం అనే వృద్దుడు అనారోగ్యంతో మృతి చెందాడు. అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుసేన్‌ను సంప్రదించారు. వారు వెంటనే స్పందించి ఆదివారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుసేన్, సుభహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు కిరణ్‌కుమార్, సుమన్‌బాబు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన దాతలు ఉంటే 8297253484, 9182244150 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## శ్రీ నలంద పాఠశాల లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**సిద్ధవటం జనవరి 11 ప్రభాతవార్త** స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాల యందు శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు విజయవంతం అయ్యాయని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి. వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అకడమిక్ కన్సల్టెంట్స్ లలిత కళల విభాగం నుండి బి. చిన్నరాయుడు, ఎం. వాసవి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి ఎం.శంకరయ్య హాజరైనారు.వీరికి పాఠశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న మన సంస్కృతి,సంప్రదాయాలను పండుగల యొక్క విశిష్టతలను తెలుపుతూ మూడు రోజులపాటు నిర్వహించే భోగి ,సంక్రాంతి, కనుమ పండుగలను ఒక్క రోజులో విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి విధానాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని వారన్నారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లిల పోటీలు, భోగి మంటలు పాలపొంగళ్ళు, విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లులచే భోగి పళ్ళు వేయించడం, గాలిపటాలు ఎగురవేయడం హరిదాసులు, బుడబుక్కల వారు పశువును అలంకరించడం, గొబ్బెమ్మలను పండగ యొక్క విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు చేసినటువంటి నృత్యాలు , సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాభారతంలోని రామాయణం నుండి విద్యార్థులు చేసిన నృత్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బీవీడీ సభ హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి మధుసూదన, పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఏ. రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## సంస్కృతి అకాడమీ నుండి 207 మందికి హిందీ పోస్టులు



**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త** ప్రొద్దుటూరు లోని సంస్కృతి అకాడమీ ద్వారా 2025 డీఎస్సిలో 207 మంది హిందీ ఉపాధ్యాయులుగా ఎన్నికయిన ఉపాధ్యాయులకు ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య మాట్లాడుతూ సురేష్ సలహాతో అకాడమీ నుంచి ఇన్ని ఉద్యోగాలు సాధించడం చిన్న విషయం కాదన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగ రీత్యా మీకు ఎటువంటి అవసరం ఉన్న స్లటా తోడుగా ఉంటామని తెలిపారు. అందురు స్లటాలో సభ్యులుగా చేరాలని కోరారు.రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం కడప జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకట ప్రసాద్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమలో ఎస్ఎల్టిఏ కోశాధికారి భోగా గంగాధర్, జింకా శేఖర్, సుధాకర్, వారాది మధు నూతన ఉపాధ్యాయులకు పాఠశాలల్లో ఎలా మెలగాలో దిశా నిర్దేశం చేయడం చేశారు. అలాగే హిందీ ఉపాధ్యాయురాలు ఖైరూన్ మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయుల గొప్ప తనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి మరియు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి అకాడమీ అధ్యక్షుడు సురేష్ ఎంతో మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి హిందీ ఉపాధ్యాయులుగా తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్షావల్లి,సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అలాగే ఈ సందర్భంగా 2025 డీఎస్సి ఉపాధ్యాయులను సన్మానించారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిరోధానికి సహకరిస్తాం



**తంబళ్లపల్లె జనవరి 11 ప్రభాతవార్త ః.** తంబళ్లపల్లె మండలంలో అసాంఘిక కార్యక్రమాలతో పాటు చట్ట వ్యతిరేక చర్యల నిరోధానికి మేము సైతం పోలీసులకు సహకరిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి తంబళ్లపల్లె ఎస్సై అనిల్ కుమార్ కోసువారిపల్లె పంచాయతీ దేవర బురుజులో ప్రజలతో మమేకమై చట్ట వ్యతిరేక చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదాలు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించరాదని ఎక్కడైనా నిర్వహించినట్లు తెలిస్తే మా దృష్టికి తేవాలని సూచించారు. ఎస్సై సూచనల పై ప్రజలు సైతం స్పందించి పోలీసులకు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జై జవాన్ జై కిసాన్ సృష్టికర్త లాల్ బహదూర్ శాస్త్రి



**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి యొక్క వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సరళ జీవితానికి , నిష్కళంక వ్యక్తిత్వానికి లాల్ బహుదూర్ శాస్త్రి ప్రతీక అని అన్నారు. భారత రాజకీయ చరిత్రలో ఆదర్శ నాయకుడిగా నిలిచారు. మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మరణం తర్వాత దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని , జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో వ్యవసాయం మరియు సైనిక బలాన్ని సమానంగా ప్రోత్సహించారని అయితే అనుకోకుండా 1966 వ సంవత్సరంలో సోవియట్ యూనియన్ లోని తాస్కెంట్ నగరంలో మరణించారని ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ రెండవ ప్రధాన మంత్రిగా పని చేసిన లాల్ బహదూర్ శాస్త్రి 1965 భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైన్యాన్ని ధైర్యంగా నడిపించారని , ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించిందని అలాగే మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు గాఢమైన అనుచరుడిగా పేరు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారాధి మధు, ప్రసాద్ , భోగా గంగాధర్ , షేక్షా వల్లి , రామ్ కుమార్, మౌళి , సుధాకర్ , బాబా ,రమణయ్య, ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూదం, కోడిపందెం బరులు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైం, జనవరి 11, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు మరియు గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ కోడిపందెం, జూదం జరిగే అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరుగుతుందని వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలో అయినా కోడిపందేలు జరుగుతున్నా, జరిగే వీలున్నా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలో గోప్యంగా ఉంచుతామన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీసు అధికారులకు దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

**కడప క్రైం, జనవరి 11, ప్రభాతవార్త:**



నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు రౌడీషీటర్లకు, చెడు నడత కలిగిన వారికి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సీఐలు, ఎస్సైలు విస్తృతంగా కౌన్సెలింగ్ చేపట్టారు. నేరాలకు దూరంగా ఉండాలని సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. చెడు వ్యసనాలను మాని మంచి నడవడికను అలవరుచుకోవాలన్నారు. రౌడీషీటర్లపై క్రైం సస్పెక్ట్‌లపై పోలీసు నిఘా నిరంతరం ఉంటుందన్నారు. ఎటువంటి గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓబన్న ఆశయాలు స్ఫూర్తి చేసుకుందాం

**కడప క్రైం, జనవరి 11, ప్రభాతవార్త:**



బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి అమరుడైన వద్దే ఓబన్న పోరాటం యావత్ తెలుగు జాతి గర్వించదగ్గదని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోనిపెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో స్వాతంత్ర్య సమరయోధుడు వద్దే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించి ఆయన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గండికోట ఉత్సవాలలో భాగంగా సంగీతవిభావరిలో సింగర్ మంగ్లీ

## కలలను పరిరక్షించి భావితరాలకు అందివ్వాలి

**ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 11 ప్రభాతవార్త** కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలని శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకారమి డైరెక్టర్, కళారత్న డాక్టర్ కెవీసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శ్రీనటరాజ కళాక్షేత్రం ఆధ్వ ర్యంలో ఆదివారం శివనర్తనహేల రాయలసీమ సంగీత నృత్యోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటి ప్రాముఖ్యత వివరించారు. నిత్యం నాట్య సాధన చేస్తే ఉన్నత స్థానాలు సిద్ధిస్తాయన్నారు. ప్రపంచంలో ఎన్నో నాగరికథలు పుట్టి వెలిగి తరువాత కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. భారతీయ హైం దవ సంస్కృతి సాంప్రదాయాలు సనాతన సాంప్రదాయమని ఇప్పటి దాకా మిగిలి ఉంది అంటే కేవలం కళల ద్వారానే అన్నారు. కళలను ఆదిరించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. సీనియర్ న్యాయవాది సివి సురేష్ పట్టణంలో సంగీత నృత్య ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం హ ర్షణీయమన్నారు. నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు నాట్యవిశారద మోహిద్దీఖాన్ మాట్లాడుతూ కళలు, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రెండవసారి ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలోని పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 250 పైగా (నృత్యకారులు పాల్గొన్నారు. కూచిపూ డి, భరతనాట్యము జానపదనృత్య విభాగాల్లో బృంద, వ్యక్తిగత నాట్య విభాగాల్లో నృత్యకారులు తమ నాట్య నైపుణ్యంతో అందిరిని అలరించారు. నాట్య గురువులకు శివకరకంకణ, సంగీత రత్న, నృత్య రత్న ఆవార్డులు చిన్నారులకు శివపాదమంజరి అవార్డులు, జ్ఞాపిక, ప్రశంశా పత్రంతో సత్కరించారు. అనం తపురానికి చెందిన శ్రీ గురుకృప సంగీత నృత్య కళానికేతన్ నాట్యగురువు డాక్టర్ పట్నం శివప్రసాద్కు అనంత నాట్య మాణిక్యం, కడపకు చెందిన ఎం.స్పందనకు మణిమేఖల బిరుదును అందించి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, శారదా కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబురెడ్డి, బయపురెడ్డి, రా మకృష్ణారెడ్డి, శ్రీవిద్య కరస్పాండెంట్ శ్రీకాంత రెడ్డి, పలు ప్రాంతాలకు చెందిన నాట్యగురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కళాభిమానులు, కళాకారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SHAIK NAZNEEN FATHIMA, D/o. PAPA BHAI GARI MOHAMMED MUSTAQ AHMED, residing at D.No.10/60-6, Bellammandi Street, Kadapa, YSR Dist-516001. I have passed SSC bearing Roll No.1422101110 my father name is erroneously mentioned as SHAIK MUSTAQ AHAMED due to clerical mistake. But my father name is PAPA BHAI GARI MOHAMMED MUSTAQ AHMED as per this aadhar card and service register.

## కలికిరిలో కొక్కొరొకో అనిపించేందుకు పందేందారుల ప్రయత్నం...!

**కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని పంచాయతీల్లో సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కోడి పందేలు పెట్టే నిర్వాహకులు అటు రాజకీయ నాయకుల చుట్టూ, ఇటు పోలీసు అధికారుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సంక్రాంతి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోడిపందేలు, పేకాట జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇవేవీ తమకు పట్టవని కోడి పందేలు పెట్టేందుకు గ్రామాల్లో రహస్యంగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏదిఏమైనప్పటికీ మండలంలో కోడిపందేలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటారా.. లేక వదిలేస్తారా అనేది చూడాల్సి ఉంది.

## దేశం గర్వించదగ్గ ధీశాలి వడ్డే ఓబన్న చిరస్మరణీయుడు

తంబళ్లపల్లె జనవరి 11 ప్రభాతవార్త :



దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశం గర్వించదగ్గ మహా ధీశాలి వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని మండల వడ్డెర సంఘ అధ్యక్షుడు రేపన మల్లికార్జున కొనియాడారు. ఆదివారం తంబళ్లపల్లెలో వడ్డే ఓబన్న జయంతిని మండలంలోని వడ్డెర నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటరమణ, దేరంగుల చంద్ర, రేపన చౌడేశ్వర, మహిళా నాయకురాలు రామలక్ష్మమ్మ, రేపన సిద్ధమల్లు, తేపల్లె రెడ్డప్ప, ఉప్పుతోళ్ల శివరాం, అశోక్, పురుషోత్తం, రేపన బాబు, శ్రీనివాసులు, మహేష్, శంకర, జస్వంత్, నవీన్, హరి, జానకి రామ్, రెడ్డి శేఖర్, శివ కేశవ, రెడ్డి ప్రతాప్, రామాంజులు, శివ శంకర, రెడ్డప్ప పాల్గొన్నారు.

## మహనీయుడు వడ్డే ఓబన్న

యర్రగుంట్ల జనవరి 11, ప్రభాతవార్త :



దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219 జయంతిని పురస్కరించుకొని యర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో బీసీ, వడ్డెర కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారతదేశ స్వాతంత్ర సమరయోదంలో ఆయన చూపించిన ధైర్య సాహసాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రజల్లో జాతీయ చైతన్యం రగిలించిన వడ్డే ఓబన్న జీవితం, త్యాగాలు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి.సంఘం నాయకులు యస్.రాధాకృష్ణ, జంగం విజయ భాస్కర్, వడ్డెర సంఘం నాయకులు మంజుల, గోపాల్, నాగరాజు,కె. బాబు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, మహేష్ చిరంజీవి, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, హుసేన్ శ్రీనివాసులు, బాలవేంకటేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో సెనగ రైతుల గుండెల్లో దడ

ముద్దనూరు, జనవరి 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సెనగ రైతుల గుండెల్లో అకాల తుఫాను దడ పుట్టిస్తుంది. పంట సాగు చేసి మంచి పూత పిందె దశలో ఉన్న సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అకాల వాయుగుండం ప్రభావంతో తుఫాను వర్ష ప్రభావంతో బుడ్డ సెనగ పంటలలో పులుపు తగ్గి పూత, పిందె రాలుతుందని రైతులు దిగాలు చెందుతున్నారు. పంట సాగుకు అయిన ఖర్చులు అయినా వస్తాయా లేదా అని రైతులలు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. సుమారు మండలంలో 12, వేల15, హెక్టార్లలో బుడ్డ సెనగ పంట సాగు చేసినట్లు మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. రైతులు మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి బంగాళాఖాతంలో ఏర్పడిన అకాల వాయుగుండంతో తీవ్రంగా నష్టపోతామని కావున రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు సెనగ రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఆదుకోకపోతే చావే శరణమని మండలంలోని బుడ్డ సెనగ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ధర్మవరం రైలు ముద్దనూరులో స్టాపింగ్

ముద్దనూరు, జనవరి 11, ప్రభాతవార్త:



స్థానిక రైల్వే స్టేషన్ నందు ధర్మవరం మచిలీపట్నం రైలు (17215 /16) స్టాపింగ్ కొరకు పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కేంద్రరైల్వే శాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రైల్వేశాఖ ఉత్తర్వుల మేరకు ముద్దనూరులో ఆదివారం స్టేషన్‌లో స్టాపింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు,శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా స్టేషన్ మాస్టర్ కలిసి సన్మానించి,స్వీట్స్ పంచడం జరిగింది. లోకో పైలట్లను సన్మానించి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. రైలు స్టాపింగ్ కొరకు కృషిచేసిన పార్లమెంట్ సభ్యులు వైయస్.అవినాష్ రెడ్డికి మండల ప్రజలు,నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు,వ్యాపారస్తులు, కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్సీపి నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి.మునిరాజరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## మదనపల్లిలో మిన్నంటిన జనసేన సంబరాలు

### పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లెక్రైమ్, జనవరి 11 ప్రభాతవార్త.



మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో మదనపల్లి పురవీధుల్లో ధన్యవాద్ బైక్ ర్యాలీ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను విస్మరించినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో మదనపల్లి జిల్లా కల సాకారమైందన్నారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్, టౌన్ బ్యాంక్ సర్కిల్, చిత్తూరు బస్టాండ్ మీదుగా ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, పీలేరు నాయకులు నక్క గోపాలకృష్ణ, కలప రవి, సద్దికూటి హరినాథ్, శెట్టి రాజేష్, సయ్యద్ భాష రాజా, వసీమ అక్రమ్, జాఫర్, అయ్యాజ్, రతీష్, విద్యా నరేష్, మనోజ్, సునీత, శోభ, భవ్య భారతి, మోనిక పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

రామసముద్రం జనవరి 11ప్రభాతవార్త



మండల కేంద్రం, నరసాపురం గ్రామం స్వాతంత్ర సమరయోధులు వడ్డేఓబన్న 219 జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు, ఉదయం 11గంటలకు నరసాపురం గ్రామం, ఎంపిడిఓ కార్యాలయం,మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలహారాలు సంబరాలు జరుపుకున్నారు, నరసాపురం గ్రామం నుండి వందలాది మంది వడ్డేర కుటుంబ సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారికి గొప్ప అన్నదానకార్యక్రమం నిర్వహించారు.

## ఆర్టీసీ బస్సు స్కూటర్ డి యువకుడు మృతి

సదం జనవరి 11 ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొండంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన సదుం మండలంలో జరిగింది. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని నడిగడ్డ చెరుకువారిపల్లి మార్గంలో చెరుకువారిపల్లెకు చెందిన రఫీ అనే యువకుడు చదుము నుంచి చెరుకువారిపల్లికు తన ద్వి చక్ర వాహనంలో వెళుతున్నాడు. అదే సమయంలో నంజంపేట నుంచి చెరుకువారిపల్లి మీదుగా సదుంకు పుంగనూరు నంజంపేట బస్సు వస్తోంది. ఈ క్రమంలో మార్గమధ్యంలో శివాలయం అవతల మలుపులో బస్సు స్కూటర్ ఢీకొన్నాయి. ఈ సందర్భంగా ద్వి చక్ర వాహనం లో వస్తున్న రఫీ అక్కడికక్కడ మృతి చెందాడు. మృతుడికి భార్య, చిన్న బిడ్డ ఉన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

ములకలచెరువు జనవరి 11 ప్రభాతవార్త



స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశం గర్వించదగ్గ మహనీయుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని మండల వడ్డెర సంఘ నాయకులు కొనియాడారు. ఆదివారం మండల కేంద్రమైన మొలకలచెరువు మూడు రోడ్లు కూడలిలో వడ్డే ఓబన్న జయంతిని మండలంలోని వడ్డెర నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి, పాలభిషేకం నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వడ్డే ఓబన్న అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు. వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెర జాతి బిడ్డలు విద్య తోబాటు అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవాలని వక్తలు సూచించారు. బ్రిటిష్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

### - నగదు, సెల్‌ఫోన్లు, కోడిపుంజులు స్వాధీనం

గాలివీడు, జనవరి 11(ప్రభాతవార్త):



మండలంలోని చీమలచెరువుపల్లి పంచాయతీ కమలామర్రి రెడ్డివారిపల్లి గ్రామంలో కోడిపందెం పేరుతో జూదం నిర్వహిస్తున్న వారిపై గాలివీడు పోలీసులు దాడులు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హెచ్. కృష్ణంరాజు నాయక్ అందించిన సమాచారం మేరకు గాలివీడు ఎస్ఐ జె.నరసింహారెడ్డి తన సిబ్బందితో శనివారం ఉదయం 11 గంటల సమయంలో దాడి చేశారు. డబ్బులు ఫణంగా పెట్టి కోడిపందెం ఆడుతున్న సంబేపల్లి నారాయణరెడ్డిగారిపల్లెకు చెందని చల్లా శివతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.13,780 నగదు, రెండు సెల్‌ఫోన్లు, రెండు కోడిపుంజులు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠినచర్యలు తీసుకుంటామని ప్రజలు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

## చిరస్మరణీయుడు వడ్డెర ఓబన్న

గాలివీడు, జనవరి 11(ప్రభాతవార్త):



దేశ స్వాతంత్య్రం కోసం బ్రిటీష సైని కులకు వెన్ను చూపకుండా వీరోచితం గా పోరాడిన వడ్డెర ఓబన్న చిరస్మరణీ యుడు వడ్డెర సంఘం నాయకులు నా గేశ్వరరావు పేర్కొన్నారు. నూలివీడు గ్రామంలో ఆదివారం జగన్నాథ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క ర్నూలు జిల్లా సంధ్యామాల మండలం నొసంగి గ్రామంలో 1907 జనవరి 11న వడ్డెర సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు ఓ బన్న జన్మించారని తెలి పారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరునిగా ఉండి తన స్వగ్రా మంలో తలారిగా కూడా ఓబన్న సేవలందించారని చెప్పారు. బ్రిటీష్ పాలకు లపై తిరుగుబాటు చేసి స్వాతంత్య్ర సాధన కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు భోగేశ్వరయ్య, బండల శ్రీను, మేస్త్రీ రమణ, బ్యాంకు శీను, కృష్ణాంజనేయులు, శేషాచలం, శివశంకర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వీహెచ్‌పీ నాయకులు రామచంద్రారెడ్డి, రాజా పాల్గొని నివాళులర్పించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పులివెందుల, జనవరి 11, ప్రభాత వార్త :

పులివెందుల నియోజక వర్గంలోనీ లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1980-81 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో కీర్తిశేషులు ప్రధానోపా ధ్యాయులు చెన్నారెడ్డికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, పాఠశాల విద్య తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిందని, గురువుల బోధనలే ఈ స్థాయికి తీసుకొచ్చాయని గుర్తుచేశారు. అప్పటి పాఠశాల రోజుల అనుభవాలు, సహపాఠులతో గడిపిన మధుర జ్ఞాపకాలు మరచిపోలేనివన్నారు. ఇలాంటి సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు.సమ్మేళన నిర్వహణకు అయ్యే ఖర్చును హైదరాబాద్‌లో స్థిరపడిన సుదర్శన్ రెడ్డి భరించగా, జీవి రంగా రెడ్డి, కృష్ణా రెడ్డి, పెద్ద ఓబుల రెడ్డి నిర్వాహకులుగా వ్యవహ రించారు. అనంతరం సీబీఆర్ డ్యాం వద్ద పూర్వ విద్యార్థులు కలసి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలుగా నిలిచిన మహిళలకు చీరెలు బహూ కరించారు. అంతేకాకుండా సమ్మేళనానికి హాజరైన ప్రతి మహిళకు చీరెలు పంపిణీ చేశారు. చివరగా అందరూ కలిసి విందును స్వీకరించి సమ్మేళనాన్ని ఉత్సాహంగా ముగించారు.

## ప్రమాద రహిత రవాణా లక్ష్యం

పీలేరు జనవరి 11 ప్రభాతవార్త:

స్థానిక డిపో గ్యారేజ్‌లో ఆదివారం జాతీయ రహదారి భద్రత మాసం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డిపో మేనేజర్ అహ్మద్ రోషన్ అధ్యక్షత వహించగా, పీలేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రమాద రహిత రవాణా లక్ష్యంగా డ్రైవర్లు మరియు కార్మికులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వేగ నియంత్రణ, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలని వంటి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వివిధ ఉదాహరణల ద్వారా వివరించారు. అనంతరం డిపో మేనేజర్ అహ్మద్ రోషన్ మాట్లాడుతూ, రవాణా సిబ్బంది భద్రతతో పాటు ప్రయాణికుల ప్రాణ రక్షణ కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు కార్మికుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ సూపర్వైజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు మరియు సుమారు 25 మంది కార్మికులు పాల్గొని, రహదారి భద్రతపై ఎస్సై ఇచ్చిన సూచనలను ఆసక్తిగా విన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ లోకేష్

## అంబురం..శతాబ్ది ఉత్సవం



నందలూరు, జనవరి 11 ప్రభాతవార్త:

నాగిరెడ్డిపలల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శతాబ్ది ఉత్సవాలు అంబురాన్ని అంటాయి. ప్రధానోపాధ్యాయులు జి. కృపానందం ఆధ్వర్యంలో వందేళ్ల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల అభివృద్ధికి పాటుపడిన పూర్వ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యే సమాజ పురోగతికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఈ శతాబ్ది వేడుకల్లో విశిష్ట అతిథిగా నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, గౌరవ అతిథులుగా డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎల్. నాగయ్య, జడ్పీ హైస్కూల్ నాగిరెడ్డిపల్లె ప్రధానోపాధ్యాయులు జి. వెంకటరమణ, పాఠశాల తొలి ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ అనుదీప్, ఏజీపీ సెమి తదితరులు పాల్గొన్నారు. పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదంలో వడ్డే ఓబన్న జయంతి

సదుం జనవరి 11 ప్రభాతవార్త



పూలమాలవేసి పూజలు చేస్తున్న దృశ్యం

సదం బస్టాండులో ఆదివారం మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేశారు. అనంతరం ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీ హోదా వడ్డెర హక్కు అని హాజరైన వారునినాదం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జయరాం, ప్రసాద్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం ,భరత్ ,అఖిల్, సురేంద్ర, నారాయణ, వెంకటరామయ్య, సదాశివయ్య, వడ్డెర కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వాకర్స్ క్లబ్ సభ్యుల వినతి



నందలూరు, జనవరి 11 ప్రభాతవార్త :

మండలంలోని వాకర్స్ క్లబ్ సభ్యులు ఆదివారం బీజేపీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సాయి లోకేష్ ను కలిసి హైవే రహదారి మారమ్మతులు, నందలూరులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట-రేణిగుంట వరకు రహదారి పనులు కొనసాగుతున్నప్పటికీ రాజంపేట నుంచి కడప వరకు ఉన్న రహదారి గుంతలతో నిండి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ మార్గంలో నిత్యం రద్దీగా ఉండే సౌమ్యనాథ స్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, మాధవరం చేనేత పరిశ్రమలు, భాకరాపేటలోని బీశిదిలి ఫ్యూయల్ ట్యాంకులు ఉన్న నేపథ్యంలో ప్రజా అవసరాల దృష్ట్యా తక్షణమే రహదారి మరమ్మత్తులు చేపట్టి అదనపు లేయర్లు వేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని కోరారు. అలాగే నందలూరు మండల ప్రజానీకానికి హైదరాబాద్ ప్రయాణ అవసరాల దృష్ట్యా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నందలూరులో నిలుపుదల కల్పిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లాలని అభ్యర్థించారు. స్పందించిన సాయి లోకేష్ సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మన్నెం రామమోహన్, కుర్రా మణి యాదవ్, ఉప్పుశెట్టి సుధీర్, మోదపోతుల రాము, గంధం గంగాధర్, దాసరి వెంకటరమణ మండల బీజేపీ యువ నాయకుడు, గండికోట కృష్ణకుమార్, గురు ప్రసాద్, పాటూరు రమేష్, సుధాకర్ (విజ్డమ్ స్కూల్), గుండు సురేష్, యంబలూరి ప్రదీప్, తీగలకుంట వెంకటేష్, రాఘవ, బద్రి రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పాసుబుక్కుల సమస్యలు పరిష్కారానికి కృషి

సదుం జనవరి 11 ప్రభాతవార్త

మండలంలోని భూముల సర్వే లో జరిగిన పొరపాట్ల ను సరి చేసేందుకు వాటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పీలేరు ఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని బూరగమంద గ్రామ సచివాలయంలో రైతులకు పట్టాదారు పాసు బుక్కులు భూ హక్కు పత్రాలను ఆయన ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నిబంధనల ప్రకారం సమస్యలు ఉన్నవారు తమ దృష్టికి తీసుకువచ్చి స్థానిక తహసీల్దారులకు అందజేయాలన్నారు. వాటిని సంబంధిత తహసీల్దారులే పరిష్కరించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సేవకు సత్కారం

నందలూరు, జనవరి 11 ప్రభాతవార్త :



వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందించి డాక్టరేట్ హోదా పొందను న్న లయన్ కుర్ర మణి యాదవ్‌ను ఆదివారం నాడు నందలూరులోని శ్రీ కృష్ణ గీత మందిరంలో లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కుర్రమణి యాదవ్ మాట్లాడుతూ మండల ప్రజలకు, తన తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. డాక్టరేట్ సాధనతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయభాస్కర్, కొత్తపల్లి రాజాచారి, గురు ప్రసాద్, టీడీపీ నాయకులు మోదపోతుల రాము, రైల్వే ఆఫీస్ సూపరింటెండెంట్ రవిశంకర్, టీడీపీ నాయకులు గంధం గంగాధర్, సురేష్, ధర్మ తేజ (బీటెక్), మేస్త్రి శంకరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగావడ్డే ఓబన్న జయంతి వేడుకలు

సిద్ధవటం జనవరి 11 ప్రభాతవార్త



స్వాతంత్ర సమరయోధుడు పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న, చేసిన సేవలు ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు మండలంలోని మాధవరం గ్రామం లో తన నివాసంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా ఆయన కాస్య విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి పూలమాలలు వేశామని వడ్డే ఓబన్న పోరాటం విరోచితమని ఉయ్యాలవాడ, నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు లో సైనా అధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన పాత్ర దేశ స్వాతంత్రం కోసం ఆయన ప్రాణాలు అర్పించి ఆదర్శంగా నిలబడ్డాడని అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు.

## మాజీ సైనికులకు జిల్లా వేల్ఫేర్ స్థలం కేటాయించాలి

### జిల్లా మాజీ అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులు నాయుడు

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న జిల్లా మాజీ అధ్యక్షులు

మాజీ సైనికులకు జిల్లా సైనిక్ వేల్ఫేర్ ఆఫీస్ కార్యాలయంకు స్థలం, సైనికుల భద్రత కోసం ఈసిహెచ్ఎస్‌కు స్థలం కేటాయించాలని అన్నమయ్య జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులునాయుడు తెలిపారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అన్నమయ్యజిల్లా మాజీ సైనికుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రంలో ఏ విదంగా అయితే జిల్లా కేంద్ర కార్యాలయాలు ఉన్నాయో అదే విదంగా మాజీ సైనికులు సమస్యల పరిష్కారం కోసం వారి సంక్షేమానికి సంబంధించి కార్యాలయాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మదనపల్లెలో 50ఏళ్ళ క్రితమే సైనిక భవన్‌కు స్థలం కేటాయించారని అయితే రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకొన్నారన్నారు. మరో వైపు కబ్జాదారులు రాజకీయ అండదండలతో యదేచ్ఛంగా కోట్ల రుపాయల విలువల చేసే భూములు కబ్జా చేస్తున్నారన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్న మాజీ సైనికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, రెహమాన్, సత్యమదన్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మదనపల్లె కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ వేదిక

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించేందుకు సోమవారం ఉదయం 10గంటల నుండి ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రం మదనపల్లెతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించే పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జీదారులు మీకోసం. ఏపి.జిఓ టి. ఇన్ వెబ్‌సైట్‌ను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించి సమాచారన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మదనపల్లెకు ఏం సాధించారని ధన్యవాద్ ర్యాలీలు

### సిపిఐ, కాంగ్రెస్, బిఎస్‌పి, బహుజనసేన నాయకులు

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లె ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన కూటమి ప్రభుత్వం మదనపల్లెకు ఏం సాధించారని ధన్యవాద్ ర్యాలీ చేపడుతున్నారని సిపిఐ, కాంగ్రెస్, బిఎస్‌పి, బహుజన సేన నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ పార్టీల నాయకులు మాట్లాడుతూ అన్నమయ్యజిల్లా మదనపల్లె పరిపాలనా కేంద్రంగా కూటమి ప్రభుత్వం ప్రకటించినందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ధన్యవాద్ ర్యాలీని చేపట్టడం సరైనది కాదన్నారు. కూటమి ప్రభుత్వం మదనపల్లె చరిత్రను అవమానపరుస్తూ జిల్లా కేంద్రానికి అన్నమయ్య పేరుపెట్టి కేవలం మదనపల్లెను పరిపాలనా కేంద్రంగా వాడుకోవడం అవమానించడం జరిగిందన్నారు. ధన్యవాద్ ర్యాలీ ఎందుకు పెట్టారని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మదనపల్లెను జిల్లాగా ప్రకటించలేదని వారు ప్రకటించిన రెండు కొత్త జిల్లాలు మార్కాపురం, రొంపచోడవరమని గత ప్రభుత్వ హయాంలోనే ఉన్న అన్నమయ్య జిల్లానే మదనపల్లెను కొనసాగిస్తున్నారన్నారు. రేపు ప్రభుత్వం మారితే అన్నమయ్యజిల్లా కేంద్రంగా మదనపల్లె ఉంటుందో ఊడుతుందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్, బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, మాదవ్, బాలాజిలు పాల్గొన్నారు.

## వెలుగు వృద్ధాశ్రమంలో వృద్ధురాలు మృతి

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టవద్ద ఉన్న వెలుగు వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధురాలు పూజారి జయమ్మ(82) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోషల్‌వర్కర్ గీతలు మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## బిజెపిచే వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :



నివాళలర్పిస్తున్న దృశ్యం

స్వాతంత్య్ర సమర యోదులు రేనాటి వీరుడు వడ్డె ఓబన్న జయంతిని ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్, పులి నరేంద్రకుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ వడ్డె ఓబన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్య్ర సమరయోదుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నుముకలా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లస్వామి నాయక్, బర్నేపల్లి రవికుమార్, రూరల్ అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి, పూల నాగరాజు, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చెరువులోకి బోల్తా పడిన బియ్యం లారీ.

కురబలకోట జనవరి 11 ప్రభాతవార్త



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపంలోని రామక్క చెరువులోకి ఆదివారం తెల్లవారుజామున బియ్యం లారీ అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నంద్యాల నుంచి బియ్యం తీసుకొస్తున్న లారీ మదనపల్లి వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి రామక్క చెరువులోకి బోల్తాపడడంతో బియ్యం బస్తాలు చెరువు నీటిలో మునిగిపోయాయి. దీంతో బియ్యం బస్తాలు తడిసి దుర్వాసన రావడంతో పరిసర ప్రాంత ప్రజలు పశువుల మేతగా పనికి వస్తాయని మోసుకెళ్లారు. ముదివేడు పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. సుమారు రెండు లక్షల రూపాయల విలువచేసే బియ్యం నీటి మునిగి పాడైపోవడంతో నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇల్లు కాలిపోతుంటే ఆర్ పి వేయాల్సింది పోయి ఎదురింటి వాడు బీడీ అంటించు కొన్న చందామా లా ఉందని పలువురు ఈ ఘటన పట్ల అంగళ్లలో చర్చించుకోవడం జరిగింది.

## తొండూరులో డ్రోన్ తో నిఘా

తొండూరు జనవరి 11 ప్రభాతవార్త :

తొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పులివెందుల రూరల్ సీఐ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తొండూరు ఎస్సై ఘన మద్దిలేటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇనగలూరు, మల్లెల, మాలే గంగమ్మ దేవాలయ ప్రాంగణం, బద్రంపల్లె గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో పరిశీలన చేపట్టి, అంటిసోషల్ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా ఇనగలూరు ఏఆర్ పికెట్‌ను తనిఖీ చేసి, సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## వడ్డె ఓబన్న బావితరాలకు స్ఫూర్తిదాయకం

**జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :**

వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమరయోధులని, ఆయన చేసిన ఉద్యమ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఆదివారం మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ వడ్డె ఓబన్న గ్రామ రక్షకుని(తలారీ)గా పనిచేస్తూ బ్రిటీష్‌పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యులుగా బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని కొనియాడారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటీష్ అణిచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన త్యాగం, ధైర్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. అనంతరం బిసి సంక్షేమ శాఖ అధికారి నాగేంద్రరాజు మాట్లాడుతూ వడ్డె ఓబన్న ఉయ్యాలవారి నరసింహారెడ్డికి సైనిక మిత్రునిగా, ఆయన సైన్యంలో ముఖ్య నాయకునిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు జరపటి రెడ్డప్ప, రూరల్ అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు మేకల రెడ్డి శేఖర్, బండి ఆనంద్,సర్పంచ్ ప్రభాకర్, టిడిపి రాజంపేట ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్, డైరెక్టర్లు చల్లా నరసింహులు, తులసీ రామక్రిష్ణలు పాల్గొన్నారు.

## గండికోట ఉత్సవాలలో
## ఘనంగా ప్రధాన వేదిక కోలాహలం



**జమ్మలమడుగు, జనవరి 11, ప్రభాతవార్త:**

గండికోట ఉత్సవాలు ఆదివారం సాయంత్రం జ్యోతిప్రజ్వలన, ప్రార్థనా గీతంతో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మరియు బీసీ సంక్షేమ శాఖామంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్, టూరిజం కౌన్సిల్ ఛైర్మన్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొని ప్రారంభించారు. వీరితో పాటు ప్రముఖ సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గేయాలాపన, చరిత్రకారులు డా.సగిలి సుధారాణి, శ్రీతవ్వా ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు వివిధ స్టాళ్లను తిలకించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనము



హిందూ సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

**సదుం జనవరి 11 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నడిగడ్డ గ్రామపంచాయతీ మత్తుకువారిపల్లె శివాలయం వద్ద ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భారతదేశం మొత్తం మీద లక్ష కార్యక్రమాలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి జిల్లాలోనూ, ప్రతి మండలంలోనూ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ ఆలయ పరిరక్షణ ఇందులో ముఖ్యమన్నారు. హిందూ ఆలయ పునర్నిర్మాణాలు, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించడం, వాటిని భావితరాలకు అందించడం ఎంత ముఖ్యమో, హిందూ మత పరిరక్షణ, హిందూ మతంపై చేస్తున్న మత మార్పిడులను అడ్డుకోవడం, హిందూ మతంను దుర్భాషలాడుతున్న మరియు ధర్మాన్ని వక్రీకరిస్తున్న, దుర్మార్గులైన అన్యమతస్తుల నుండి హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ముఖ్య విషయం అన్నారు. మనం ఐక్యమత్యంతో ఉండడం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, ప్రస్తుత పరిస్థితులలో మన దేశంలో మన వారిపై జరుగుతున్న దాడుల నుంచి ఎదిరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఇలా అనేక విషయాలను గురించి హిందూ కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జోగువారిపల్లి రత్నశేఖర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, కుమారస్వామి, మనోహర్, రమేష్, బాలాజీ, సహదేవయ్య, హరిబాబు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలి

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్**

**పులివెందుల / వేంపల్లె :జనవరి 11:ప్రభాతవార్త**

క్రీడల్లో తమ ప్రతిభను చూపి, దేశానికి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ చాంపియన్‌షిప్ పోటిల్లో భారత జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. భారత జట్టులో కడప జిల్లాకు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవిప్రియ పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఆదివారం పులివెందులలోని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన నివాసంలో క్రీడాకారులను, ఏపి రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి, అసోసియేషన్ వారిని ఆత్మీయ ఆహ్వానం పలికి సన్మానించారు. దాదాపు ఏడు దేశాల జట్లతో పోటిపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమన్నారు. ఈ విజయం భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్సీ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకుని దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను ఎమ్మెల్సీ అభినందించారు.



## సంస్కృతి సాంప్రదాయాలతో సంక్రాంతి సంబరాలు





**ప్రొద్దుటూరు జనవరి 11 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ ల్లో గోదావరి జిల్లాల సాంస్కృతి సాంప్రదాయాల నమూనాలతో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు ఈ సందర్భంగా కళాశాలలో తెలుగు ప్రజల సంస్కృతికి అద్దం పట్టేలా వివిధ రకాల రంగవల్లులు వంటల పోటీ లు భోగిమంటలు కోనసీమ పంజాబీ సంస్కృతిని తలపించేలా గుడిసెల నిర్మాణాలు అందరిని ఆకట్టుకున్నాయి అలాగే వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ఉట్టికొట్టు కార్యక్రమాలు వివిధ ఆటల పోటీలు వంటి వాటిని నిర్వహించినట్లు తెలిపారు ఇలాంటి మన సంస్కృతి సాంప్రదాయాల కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందజేయవచ్చునని కళాశాల కరస్పాండెంట్ తెలిపారు విద్యార్థినిల సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు జాబీర్ అలీ విజయమ్మ అధ్యాపక అధ్యాపకేతర మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్





**బద్వేలు అర్బన్ జనవరి 11 ప్రభాతవార్త :**

క్రీడలతో యువతను ప్రోత్సహించి వారిలో స్ఫూర్తిని నింపాలని బద్వేలు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప అన్నారు, ఆదివారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్. లింగప్ప, నిర్వాన హాస్పిటల్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని క్రీడల ద్వారా యువతలో మంచి ఉత్తేజాన్ని నింపుటకు దోహదపడతాయని వారన్నారు, అనంతరం డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు శారీరకంగా మంచి నడవడికకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అఖిలభారత రెడ్డి సంఘం కమిటీకి అభినందనలు తెలిపారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు నరసింహారెడ్డి లు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాతలు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, దేవి రెడ్డి తులసి రెడ్డి, ఎర్రం రెడ్డిలకు, పోటీలు అడుటకు సహకరించిన బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నామన్నారు అదేవిధంగా రాబోయే కాలంలో అఖిలభారత రెడ్డి సంఘం తరఫున రాష్ట్ర స్థాయిలో ఎన్నో క్రీడా పోటీలను, సామాజిక కార్యక్రమాలను చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి, బద్వేల్ పట్టణానికి చెందిన నంది పల్లె సుభాన్ టీంకు ప్రథమ, బద్వేల్ బాలుర హై స్కూల్ కు చెందిన టీంకు ద్వితీయ, సిక్స్ స్టార్ సాయి టీం,తృతీయ బహుమతులను అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు సభ్యుల చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ సీఐ లింగప్ప, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, బాలుర హైస్కూల్ కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులకు వారు శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెంకటశివారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షులు బిజువేముల రమణారెడ్డి,పెన్షనర్స్ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య, ముండ్లపాటి పిచ్చయ్య, పాల శ్రీనివాసరెడ్డి, పబ్బతి చక్ర పాణి,దస్తగిరి,చంద్ర శేఖర్ పట్టణ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మీయపలకరింపులతో ప్రారంభమైన కెపిఎల్ టోర్నమెంట్



**రాజులూరు(చౌడేపల్లి), జనవరి 11 ప్రభాతవార్త**

సామాజిక కార్యక్రమాల్లో క్షత్రియులు ముందుండాలని పలువురు క్షత్రియ ప్రముఖులన్నారు. రాజులూరు సమీపంలోని ఎ.కొత్తకోట క్రాస్ వద్ద నియోజకవర్గ స్థాయి 11వ సీజన్ క్షత్రియ ప్రీమియర్ లీగ్ క్రికెట్(కెపిఎల్)టోర్నమెంటును ప్రారంభించారు. సుదర్శనరాజు, పురుషోత్తమరాజులు తదితరులు జ్యోతిని వెలిగించడంతోపాటు క్షత్రియ జెండాను ఆవిష్కరించారు. క్ష త్రియ పుత్రులకు క్రీడల్లో మంచి పట్టువుంటుందన్నారు. అలాంటి వారిని వెలికితీసి వారిలోని నైపుణ్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు క్షత్రియ ప్రీమియర్ లీగ్ దోహదపడుతుందన్నారు. కెపిఎల్ లీగ్‌లో నియోజకవర్గంలోని క్షత్రియులు, వారి పిల్లలు ఒక చోట కలుసుకొన్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొన్నారు. ఇక్కడ విద్యనభ్యసించి వేరొక చోట కొలువులు చేస్తున్న తమను సంక్రాంతి పండుగ కలిపిందని వారు ఆనందం వ్యక్తం చేసారు. క్షత్రియ యువకులు ఆడిన క్రికెట్ టోర్నమెంటును స్థానికులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం వారి వారి రంగాల్లో చేసిన సేవలను గురించి తెలిపారు. కెపిఎల్ నిర్వాహక కమిటీలో నూతన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీలో ట్రస్టుసభ్యులుగా వై.శ్రీనివాసరాజు, ఎస్.పురుషోత్తమరాజు, ఎం.సుదర్శనరాజు, ఎస్.పురుషోత్తరాజు, అనిల్‌కేశ్యామరాజు, ఎస్.శ్రీనివాసరాజు, సుబ్రమణ్యం(మణి)రాజులు ఎన్నికయ్యారు. ఆర్గనైజర్లుగా వై.శ్రీనివాసరాజు, ఎస్.పురుషోత్తమరాజు, సుకుమార్ రాజు, బాలకురపల్లి సుకుమార్‌రాజు, నవీన్‌కెశ్యామరాజు, శ్రీదర్‌రాజు(గిరి), వెంకటేష్‌రాజు, సుబ్రమణ్యంరాజులు వ్యవహరించారు. మాదిరాజు వెంకట్రమణరాజు, మాదిరాజు పతిరాజు, భక్తవత్సలరాజు, రెడ్డెప్పరాజు, చౌడేపల్లి, పుంగనూరు, బెంగళూరుకు చెందిన క్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలపై అవగాహన కల్పించిన అర్బన్ సీఐ

**పులివెందుల, జనవరి11 , ప్రభాతవార్త :**

పులివెందుల నగరిగుట్ట ప్రాంతంలో ప్రజలకు డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై ఆదివారం అర్బన్ సీఐ సీతారామిరెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఇంచార్జ్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ సీతారామిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం కొంతమంది సైబర్ నేరగాళ్లు పోలీస్, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్ అధికారులు అని చెప్పుకుం టూ ప్రజలకు ఫోన్ కాల్స్ చేసి "డిజిటల్ అరెస్ట్" చేస్తామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. వాస్తవంగా డిజిటల్ అరెస్ట్ అనే విధానం లేదని, ఈ తరహా కాల్స్ అన్నీ మోసాలేనని స్పష్టం చేశారు. అలాగే వీడియో కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా నకిలీ ఐడీలు, నకిలీ పత్రాలు చూపించి భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలు భయపడకుండా, వెంటనే కాల్ కట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు వచ్చినప్పుడు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు సైబర్ మోసాల నుంచి రక్షణ పొందాలని, ముఖ్యంగా వృద్ధులు, యువత అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలు అవగాహన కల్పిస్తున్న అర్బన్ సీఐ సీతారామిరెడ్డి

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం జనవరి 11 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్ర మోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. ఆదివారం ఉభయ దాతలైనా బి. మఠం మండలం తొట్లపల్లి వాస్తవ్యులు రాయపురెడ్డి నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పుష్పలత మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,అమ్మవారి రథోత్సవమును అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో పవన్ పూజారి, పూజారి మిథున్, సిబ్బంది నాగలింగా చారి గురుప్రసాద్,చిన్న సుబ్బారాయుడు, భక్తులు తదితరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.



## జయాపజయాలను సహజంగా స్వీకరించాలి



**నందలూరు , జనవరి 11 ప్రభాతవార్త :**

క్రీడాకారులు జయాపజయాలను సహజంగా స్వీకరించాలని ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ గురివిగారి వాసు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్ణంధ్రా మదర్ ల్యాండ్ విక్టరీ స్కాట్ గ్రూప్ 27వ వార్షికోత్సవము సందర్భమున ఆ సంస్థ అధ్యక్షులు వేపగుంట శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా వాలీబాల్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. స్మాషర్స్ కూల్ వాలీబాల్ టీమ్ నందలూరు ప్రథమ, రైల్వే వాలీబాల్ టీమ్ నందలూరు ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరుణ్ పాండే,ప్రకాష్, బన్నీ జన సైనికులు పాలుగొన్నారు.

## మీ భూమి మీ హక్కు

**రైతుకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**జంగమ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్**



**పీలేరు జనవరి 11 ప్రభాతవార్త:**

రైతులకు తమ భూములపై పూర్తి భరోసా కల్పించేలా, ప్రభుత్వం రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను కూటమి ప్రభుత్వం రూపొందించిందని రాష్ట్ర జంగమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ ఆదివారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లోపాలు లేకుండా వీటిని పారదర్శకంగా రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఖిల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ఖి పేరుతో ఒక చీకటి చట్టాన్ని తెచ్చిందని ఆయన విమర్శించారు. పాసుపుస్తకాల పై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించి, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసి వందల కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆ నల్ల చట్టాన్ని రద్దు చేశామన్నారు. ప్రజల ఆస్తులపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదనే ఉద్దేశంతో, కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కేవలం భూమి హక్కులే కాకుండా, అన్నదాత సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. ఇదే నిజమైన రైతు ప్రభుత్వమని వాసునూరి చంద్రశేఖర్ కొనియాడారు.

## సమాజ గౌరవాన్ని చాటే రెడ్డి అనుబంధ మహోత్సవం



**పీలేరు, జనవరి 11 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కలికిరిలో భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్డి అనుబంధ మహోత్సవం"ను ఫిబ్రవరి 1వ తేదీ, ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుపతి–తుకివనం రోడ్‌లో ఉన్న ఆర్.పి.ఆర్ కన్వెన్షన్ హాల్ వేదికగా ఈ మహోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెడ్డి సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సాంస్కృతిక అనుబంధం, సోదరభావం మరియు సామాజిక సమన్వయాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మహోత్సవంలో భాగంగా వివిధ సామాజిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేడుకలు నిర్వహించి రెడ్డి సమాజంలోని అన్ని వర్గాలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ శుభ సందర్భానికి అన్ని ప్రాంతాల నుంచి రెడ్డి కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులి సత్యనారాయణ రెడ్డి ఆహ్వానించారు. హాజరయ్యే అతిథుల సౌకర్యార్థం అల్పాహారం భోజనం కలదు. అలాగే కలికిరి ధరణి హోటల్ నుంచి రెడ్డి సంఘ సభ్యులు ర్యాలీగా కార్యక్రమ స్థలానికి చేరుకుంటారని, పీలేరు నియోజకవర్గంలోని రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**కడప కార్పొరేషన్ జనవరి 11 ప్రభాతవార్త:**

కడప శిల్పరామంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ముగ్గుల పోటీలను మిస్స వారి ఆధ్వర్యంలో నిర్వహించినారు. కడప నగరానికి చెందిన అరుణకుమారి మొదటి బహుమతి రూ.10,000 ప్రొద్దుటూరుకు చెందిన సుమలతకు రెండవ బహుమతి రూ.5,000, ప్రొద్దుటూరు చెందిన రమాదేవి మూడో బహుమతి రూ.3,000 లు పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ మాదవి శర్మ విజేతలకు అందించారు. 10 మందికి మలబార్ గోల్డ్ నుంచి జావీణ్, ఇసకు బాషా అందించారు. మిగిలిన వారికి కాంటినెంటల్ కాఫీ వారి తరుపున మోలాలి బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గులు పోటీలలో 35 మంది పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీలకు హేమలత, తనూజ నాయనిర్నేతులగా వ్యవహరించినారు. అనంతరం సాయంత్రం మిస్స మూవీ వారి సహకారంతో సాంస్కృతిక కళావేదిక మీద కడప నగరానికి చెందిన కిషోర్ మాస్టర్, మరియు సుదేశ్ మాస్టర్ లచే తాగా పోరుగా సాంస్కృత కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.

## కే.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**క్షత్రియ సంక్రాంతి సంబరాల్లో భాగంగా కే.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్**

**రామసముద్రం జనవరి 11ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాకొత్త వీరపల్లె కే.పి.ఎల్ అంటే యువతకు క్రేజ్.ఇది కదా కే.పి.ఎల్ అంటూ గ్రామస్తులతో నిండిన క్రికెట్ మైదానం. సంక్రాతి వైభవానికి యువత చైతన్యం కె. పి. ఎల్ క్రికెట్ టోర్నమెంట్అచ్చం స్టేడియం ని తలపిస్తున్న కే.పి.ఎల్ క్రికెట్ మ్యాచ్. కె. పి. ఎల్ క్రికెట్ మ్యాచ్ లో క్షత్రియ కుటుంబ సభ్యుల సందడి.క్షత్రియ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11సీజన్ క్రికెట్ టోర్నమెంట్.సంక్రాంతి పండుగ సందర్భంగా చౌడేపల్లి మండలం కొత్తవీర పల్లె కేపీఎల్ మైదానం నందు ఆదివారం రాజులూరు సుదర్శన్ రాజు, జతిన్ ఇంఫ్రా కంపెనీ ఎం.డి పురుషోత్తం రాజు ల ఆధ్వర్యంలో 11వ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్షత్రియ సంఘం నాయకులు భక్తవత్సల రాజు,భాస్కర్ రాజు,లక్ష్మణ్ రాజు, వెంకటరమణ రాజు, సుబ్రహ్మణ్యం రాజు(బాబు )శంకర్ రాజు,మేకం జమాన పల్లె పురుషోత్తం రాజు,లోకేష్ రాజు లు పాల్గొన్నారు. టోర్నమెంట్ మొదట పూజ కార్యక్రమంలో జ్యోతి వెలిగించి మైదానం లో కె.పి.ఎల్ ఫ్లాగ్ ఎగురవేసి క్రికెట్ జెట్ల క్యాప్టన్ లతో టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్ నిర్వాహకులు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్న క్షత్రియ కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కోవిడ్ సమయం రెండు సంవత్సరాలు వదలి 11 సంవత్సరాలు గా ఈ టోర్నమెంట్ నడుపుతున్నామని, ఈ యెడు 11టీమ్‌లు పోటీలో పాల్గొంటున్నాయి. మూడు రోజుల పాటు క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్ లతో కొనసాగి మొదటి, రెండవ, మరియు మూడవ రన్నర్స్ టీమ్ లకు ప్రైజ్ మని తో పాటుగా టూ వీలర్,ల్యాప్ టాప్ మరియు ఎల్ ఈ డి టివి లను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ యువతను చైతన్యం చేయడమే ఈ కే.పి.ఎల్ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని, గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్న కేపీఎల్ మ్యాచ్ లలో చౌడేపల్లి మండలం పుంగనూరు రామసముద్రం చెందిన క్షత్రియ కుటుంబ సభ్యులు పాల్గొన్నారని, ప్రతి సంక్రాంతి కొత్తదనంతో యువత క్రీడారంగంలో ఉన్నత స్థాయి చేరుకోవాలని కేపీఎల్ మ్యాచ్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో క్షత్రియ సంఘం నాయకులు, కేపీఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రికెట్ జట్లు, ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

